క్లుప్తంగా

సజావుగా సామాజిక సమావేశం

విజయపురం (నగరి): మండల కార్యాలయంలో శుక్రవారం సామాజిక సర్వసభ్య సమావేశం సజావుగా సాగింది. ఎంపీడీవో చంద్రమౌళి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో అభివృద్ధి, సమస్యలపై చర్చించారు. ఆయా శాఖల అధికారులు రికార్డులను చదివి వినిపించారు. ప్రధానంగా ప్రతి గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగు పరుస్తున్నామని, తాగునీటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. సచివాలయ పరిధిలో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎంపీడీవో సూచించారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

శ్రీరంగరాజపురం: మండలంలోని ములూరులో విద్యుత్ షాక్‌కు గురై మరణించిన సుభద్రమ్మ కుటుంబానికి శుక్రవారం ప్రభుత్వం తక్షణ సాయం కింద రూ.10 వేలలను మాజీ జెడ్పీటీసీ సభ్యుడు గురువారెడ్డి అందజేశారు. మృతురాలి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల మాజీ కన్వీనర్ అనంతరెడ్డి, వెల్ఫేర్ అసిస్టెంట్ కేశవులు, వలంటీర్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం


అవార్డు గ్రహీతను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

పాలసముద్రం: మండలంలోని బలిజకండ్రిగ హెచ్ఎం మనోహర్‌నాయుడు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు పొందిన నేపథ్యంలో శుక్రవారం ఆయనను లయన్స్ క్లబ్ సభ్యులు సన్మానం చేశారు. లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి తులసిరామ్ మాట్లాడారు. ఆయన సేవలను ప్రస్తుతించారు.

21న రెవెన్యూ కేసులకు ప్రత్యేక లోక్‌అదాలత్


జడ్జి రాఘవేంద్ర

పుత్తూరు రూరల్: పుత్తూరు సబ్‌కోర్టు ఆవరణలో ఈ నెల 21వ తేదీన రెవెన్యూ కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక లోక్‌అదాలత్‌ను నిర్వహించనున్నట్లు శుక్రవారం స్థానిక సీనియర్ సివిల్ జడ్జి రాఘవేంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ప్రత్యేక లోక్‌అదాలత్‌లో న్యాయవాదులు, రెవెన్యూ అధికారులు ఎక్కువ కేసుల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

9న కాణిపాక ప్రచార రథం రాక

కార్వేటినగరం: ఈ నెల 9న కార్వేటినగర వీధుల్లో కాణిపాక ప్రచార రథం ఊరేగింపుగా వెళ్తుందని, దీనిని భక్తులు విజయవంతం చేయాలని సమరసత సేవా ఫౌండేషన్ సబ్ డివిజన్ ధర్మప్రచారకులు ఆర్.క్రిష్ణయ్య కోరారు. శుక్రవారం స్థానిక శ్రీద్రౌపదీ ధర్మరాజుల స్వామి ఆలయంలో సమరసత సేవా ఫౌండేషన్ మండల స్థాయి సమావేశం నిర్వహించారు. క్రిష్ణయ్య మాట్లాడారు.ఈ నెల 10 నుంచి 25వ తేదీ లోపు రానున్న పండుగ దినాల్లో చేయనున్న కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో జిల్లా మహిళా కన్వీనర్లు, మండల మహిళా కన్వీనర్లు, భక్తులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదగాలి


అంతర్రాష్ట్ర వాలీబాల్ పోటీలకు వెళ్తున్న క్రీడాకారులతో ఎంపీపీ లత

కార్వేటినగరం: గ్రామీణ క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎదగాలని ఎంపీపీ లత ఆకాంక్షించారు. జిల్లా విద్యాశిక్షణా కేంద్రం (డైట్)లో శుక్రవారం జిల్లా బాలికల అండర్-17 వాలీబాల్ జట్టు శిక్షణ పూర్తి చేసుకుని అంతర్రాష్ట్ర పోటీలకు వెళుతున్న సందర్భంగా క్రీడాకారులకు జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజి క్రీడా దుస్తులను వితరణ చేశారు. ఎంపీపీ మాట్లాడుతూ, విద్యార్థులు క్రీడలకూ ప్రాధాన్యత ఇవ్వాలని, క్రీడలతో కూడా భవితకు బాటలు వేసుకోవచ్చన్నారు. దీంతోపాటు శారీరక, మానసిక దృఢత్వం సాధించవచ్చని చెప్పారు. క్రీడా విభాగం ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి సురేష్‌బాబు మాట్లాడుతూ, వాలీబాల్ శిబిరానికి క్రీడాకారులకు దుస్తులు ఇవ్వడమే కాకుండా భోజన వసతి కల్పించి ఎంతగానో ప్రోత్సహిస్తున్నారని బాలాజిని అభినందించారు. కార్యక్రమంలో డైట్ వైస్ ప్రిన్సిపల్ సుబ్రమణ్యం, అధ్యాపకులు చెంగల్‌రాజు, తిరుపతి జిల్లా ఎస్‌జీఎఫ్‌ఐ సెక్రటరీ బాబు, శిక్షకులు వేణు, గీత, సుజాత, భార్గవ్‌రామ్ తదితరులు పాల్గొన్నారు.

ఇక నీడలో నిశ్చింతగా నిరీక్షణ

- రూ.2.50 లక్షల ఎంపీ నిధులతో బస్ షెల్టర్ నిర్మాణం
- ప్రారంభించిన మంత్రి ఆర్కేరోజా


నింద్ర: కళ్లద్దాలు పంపిణీ చేస్తున్న మంత్రి రోజా



నగరి: బస్‌షెల్టర్ ప్రారంభిస్తున్న మంత్రి ఆర్కేరోజా

నగరి: 'బస్సురాకకోసం ఎండపట్టున నిరీక్షించాల్సిన అవసరం ఇక లేదు. నిశ్చింతగా హాయిగా బస్‌షెల్టర్‌లో కూర్చొని బస్సు రాగానే ఎక్కి వెళ్లవచ్చు.' అంటూ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల, క్రీడాశాఖ మంత్రి ఆర్కే రోజా అన్నారు. మండలంలోని బుగ్గ అగ్రహారం గ్రామం ఆదిఆంధ్రవాడ వద్ద నగరి నాగలాపురం రోడ్డును ఆనుకొని రూ.2.50 లక్షల ఎంపీ నిధులతో నిర్మించిన నూతన బస్‌షెల్టర్‌ను ఆమె ప్రారంభించారు. ప్రారంభించిన బస్‌షెల్టర్‌లో పార్టీ శ్రేణులతో పాటు కాసేపు కూర్చొని సరదాగా గడిపారు. ఆమె మాట్లాడుతూ ప్రజలకు కావాల్సిన సదుపాయాలను కల్పించడాన్ని బాధ్యతగా భావిస్తూ వారికి అన్నివిధాలుగా సహకారం అందిస్తున్నట్లు వివరించారు. ప్రస్తుతం ప్రారంభించిన బస్‌షెల్టర్ బుగ్గఅగ్రహారం ఆదిఆంధ్రవాడ, అర్జునప్పనాయుడు కండ్రిగవాసులకు ఉపయోగపడుతుందని చెప్పారు. ఇంకా రోడ్డుపై వెళ్లేవారు వర్షం వచ్చే సమయాల్లో తలదాచుకోవచ్చని చెప్పారు. స్థానికంగా ఉన్న శ్రీ మాతమ్మ ఆలయంలో ఆమె విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లీలామాధవి, నగరి ఎంపీపీ భార్గవి, వైస్‌ఎంపీపీలు కన్నియప్ప, ఢిల్లి, పీఏసీఎస్ చైర్మన్ తిరుమలరెడ్డి, ఆర్బీకే చైర్మన్ బుజ్జిరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ హరి, సర్పంచ్‌లు రవికుమార్, చంద్రకళ, ఎంపీటీసీ జ్యోతి, స్థానిక నాయకులు కుమారస్వామి, సత్య, వెంకటరెడ్డి, దామునాయుడు, అరుణాచలం, నిర్మల, వెంకటేశ్, మోహన్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆలోచనలు ఆదర్శవంతం

నింద్ర: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆలోచనలు ఆదర్శవంతమైనవని, అందులో నుంచి వచ్చిందే ఈ ఆరోగ్య సురక్ష అని మంత్రి ఆర్‌కే రోజా అన్నారు. మండలంలోని ఎలకాటూరు గ్రామంలో శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. మంత్రి మట్లాడుతూ రాష్టాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా మార్చాలన్న దృఢసంకల్పంతో వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులను తీసుకు వచ్చినట్లు తెలిపారు. అలాంటి ముఖ్యమంత్రిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకుందామని ఆమె పిలుపునిచ్చారు. ప్రజలు వైద్య పరీక్షలు చేయించుకుని ఈ జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సమస్యల పరిష్కారం

గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో తమ దృష్టికి వచ్చిన సమస్యలను అధికారులకు వివరించి, పరిష్కారం చేయడానికి కృషి చేస్తున్నట్లు మంత్రి రోజా తెలిపారు. ఎలకాటూరు సచివాలయ పరిధిలో 966 మందిని ఎంపిక చేయగా వాటిలో 265 మందికి వైద్య పరీక్షలు చేశారు. 30 మందికి కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దీప, వైస్ ఎంపీపీ శుభా, ఎంపీడీవో అరుణ, తహసీల్దార్ అమరేంద్రబాబు, సచివాలయ కన్వీనర్ బాబురెడ్డి, ఆర్‌బీకే చైర్మన్ వీరయ్య, సింగిల్ విండో అధ్యక్షులు మునికృష్ణారెడ్డి, పార్టీ జిల్లా కార్యదర్శి మేరి, మండల కన్వీనర్ వేణురాజు, ఎంపీటీసీ విజేష్, సర్పంచ్‌లు ఆదిలక్ష్మి, సంధ్య, సుబ్రమణ్యంరాజు, చంద్రబాబు, నామదేవరెడ్డి, దేవా, తదితరులు పాల్గొన్నారు.

నవరాత్రి ఉత్సవాలకు ఆహ్వానం


మంత్రికి ఆహ్వాన పత్రిక అందజేస్తున్న మనోహర్‌రెడ్డి

పుత్తూరు రూరల్: పుత్తూరు గ్రామ దేవత ఆరేటమ్మ ఆలయంలో వైభవంగా నిర్వహించే దసరా నవరాత్రి ఉత్సవాలకు పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజాను ఆలయ కమిటీ చైర్మన్ కె.మనోహర్‌రెడ్డి ఆహ్వానించారు. ఈనెల 15వ తేదీ నుంచి 23 వరకు జరిగే ఉత్సవాల్లో అమ్మవారు రోజుకో అలంకరణతో దర్శనమివ్వనున్నారు. ఈ ఉత్సవాలను తిలకించేందుకు రావల్సిందిగా కోరారు. స్పందించిన మంత్రి ఉత్సవాలకు హాజరవుతానని తెలిపారు. కార్యక్రమంలో చిన్నా, కుట్టీ, దిలిప్‌మొదలి, శివ, చిరంజీవి పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా బాలకృష్ణ



నింద్ర: చిత్తూరు జిల్లా బీజేపీ ఓబీసీ మోర్చా అధ్యక్షులుగా మండలం చెందిన బాలకృష్ణను నియమించారు. ఈయన మండలంలోని శ్రీరామపురానికి చెందిన వారు. ఈయన పార్టీకి చేసిన సేవలను గుర్తించి అధిష్టానం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వివరించారు.

సీఎం జగనన్న పేదల పక్షపాతి

- ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు
- డిప్యూటీ సీఎం నారాయణస్వామి


గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి

కార్వేటినగరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అర్హులైన వారికి సంక్షేమ పథకాలను అందిస్తూ పేదల పక్షపాతిగా నిలుస్తున్నారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి పునరుద్ఘాటించారు. శుక్రవారం గోపిశెట్టిపల్లె సచివాలయం పరిధిలోని వెంకటాద్రిపురంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను పలకరించారు. ఆయా కుటుంబాలు పొందిన సంక్షేమ పథకాల లబ్ధిని బుక్‌లెట్లతో వివరించారు. సమస్యలపై ఆరా తీశారు. ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ అధికారులు గ్రామ స్థాయిలో సేవలు అందించేలా సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ క్లినిక్స్ ఏర్పాటు చేసిన ఘనత సీఎంకు దక్కుతుందన్నారు. ఇళ్ల ముంగిటకే ప్రభుత్వ సేవలను అందిస్తూ గ్రామ స్వరాజ్యం అంటే ఏమిటో చేతల్లో చూపుతున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ లత, ఎంపీటీసీ మురగయ్య, సీనియర్ వైఎస్సార్‌సీపీ మహిళా నాయకురాలు కృపాలక్ష్మి, జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజి, పార్టీ మండల కన్వీనర్ శేఖర్‌రాజు, మాజీ కన్వీనర్ ధనంజయవర్మ, ఏఎంసీ మాజీ చైర్మన్ క్రిష్ణయాదవ్, రవి, రమేష్‌యాదవ్, జనార్ధన్, రాజు, వెంకటరత్నం, జేజేలు రెడ్డి, చందురాజు, శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

జగనన్నకు రుణపడి ఉంటాం



బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న మా ఊరికి రోడ్డు సౌకర్యం కల్పించి, బస్సు ఏర్పాటు చేసిన సీఎం జగనన్నకు, డిప్యూటీ సీఎంకు రుణపడి ఉంటాం. టీడీపీ ప్రభుత్వ పాలనలో మాకు ఏ లబ్ధీ చేకూరలేదు. జగనన్న ప్రభుత్వంలో కుల, మత, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయి. –లక్ష్మమ్మ, వెంకటాద్రిపురం, కార్వేటినగరం

రోడ్డు సౌకర్యంతో వ్యవసాయోత్పత్తుల రవాణా



వ్యవసాయంపై ఆధారపడి జీవించే ప్రాంతం మాది. గతంలో రోడ్డు లేక ఇబ్బందులు పడేవాళ్లం. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రోడ్డు వేయించడంతో వ్యవసాయోత్పత్తులను పట్టణాలను తీసుకెళ్లి అమ్ముకోగలుగుతున్నాం. ఇదంతా సీఎం జగనన్న ప్రభుత్వం పుణ్యమే.
–రాణెమ్మ, వెంకటాద్రిపురం, కార్వేటినగరం

ప్రజల గడప వద్దకే పాలన


గడప గడప కార్యక్రమంలో మంత్రి ఆర్కే రోజా

నగరి: ప్రస్తుత ప్రభుత్వంలో పాలన ప్రజల గడపవద్దకే వచ్చిందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల, క్రీడాశాఖ మంత్రి ఆర్కేరోజా అన్నారు. మున్సిపల్ పరిధి కేవీపీఆర్ పేటలో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆమె నిర్వహించారు. స్థానికులు గజమాలలు, దుశ్శాలువలతో హారతులు పట్టి ఆమెకు స్వాగతం పలికారు. మున్సిపల్ అధికారులతో కలసి పర్యటించిన ఆమె ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని వివరిస్తూ, సంక్షేమ బావుటా బుక్‌లెట్స్ అందించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ప్రజల అవసరాలను కష్టాలను గుర్తించి పథకాలను అమలు చేస్తున్న ఏకైక నాయకుడు సీఎం వైఎస్ జగన్ అన్నారు. ఆ పథకాలు ప్రజలకు చేరడంలో ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అని తెలుసుకోవడానికే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు. చెప్పుకోవడానికి చేసిన మంచి పనులు లేకపోవడంతో ఎదుటివారిపై బురద చల్లడమే పనిగా పెట్టుకున్న పార్టీలను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పీజీ నేల మేఘం, మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి, రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ బాలకష్ణ, పార్టీ మున్సిపల్ కన్వీనర్ బీఆర్వీ అయ్యప్పన్, కౌన్సిలర్లు గంగాధరం, మురుగ పాల్గొన్నారు.

వైభవంగా మహాకాళ రక్షక యాగం


పూజలకు హాజరైన భక్తులు


యాగపూజలు నిర్వహిస్తున్న పురోహితులు

నగరి: స్థానిక కామాక్షీ సమేత కరకంతేశ్వర ఆలయంలో మహాకాళ రక్షక యాగాన్ని శుక్రవారం వైభవంగా నిర్వహించారు. కాళభైరవాష్టమి పూజల్లో భాగంగా ఈ యాగాన్ని నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక యాగపూజ, అభిషేకాలు నిర్వహించారు. స్వామికి పాలు, పెరుగు పంచామృతంతో అభిషేకం చేశారు. అభిషేకానంతరం పుష్పాలతో సుందరంగా అలంకరించగా భక్తులను అమితంగా ఆకట్టుకుంది. యాగ పూజల్లోను, అభిషేక పూజల్లోను భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నీచాతినీచం.. టీడీపీ నేతల రాజకీయం

- మంత్రి రోజాపై టీడీపీ నేత బండారు వ్యాఖ్యలు దారుణం
- ఆయన బహిరంగ క్షమాపణ చెప్పాలి
- నగరి నియోజకవర్గ పార్టీ పరిశీలకులు


మీడియా సమావేశంలో మాట్లాడుతున్న చిందేపల్లి మధుసూదన్‌రెడ్డి

పెళ్లకూరు: రాష్ట్రంలో టీడీపీ నేతల రాజకీయం నీచాతినీచంగా ఉందని వైఎస్సార్‌సీపీ నగరి నియోజకవర్గ పరిశీలకుడు, రాష్ట కార్యదర్శి చిందేపల్లి మధుసూదన్‌రెడ్డి మండిపడ్డారు. శుక్రవారం పుల్లూరులోని ఆయన నివాసంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. మహిళలంటే గౌరవ, మర్యాదలు లేకుండా నోటికి వచ్చినట్లు మాట్లాడే చెడ్డ సంస్కృతి టీడీపీ నేతలకు అలవాటని మండిపడ్డారు. మంత్రి ఆర్కే రోజా పట్ల టీడీపీ నేత బండారు సత్యనారాయణ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించారు. మంత్రి పదవిలో ఉన్న ఓ మహిళ గురించి ఇంత అసభ్యకరంగా మాట్లాడడం క్షమించరాని నేరమన్నారు. ఆయన బహిరంగంగా మంత్రి రోజాకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో అధికారాన్ని అడ్డం పెట్టుకుని చంద్రబాబు దొంగల రాజ్యానికి అధినేతగా వ్యవహరించి కోట్లు సొమ్ము ప్రజాధనాన్ని స్వాహా చేసినట్లు ఆరోపించారు. చంద్రబాబు తనయుడు లోకేష్‌ను కూడా జైలుకు పంపే రోజు, దత్తపుత్రుడు పవన్‌కు నోటిదూల తీర్చే రోజు దగ్గరలోనే ఉందన్నారు. ఆయన వెంట సునీల్, బత్తెయ్య ఉన్నారు.

న్యాయవాదుల నిరసన


కోర్టు బయట నిరసన వ్యక్తం చేస్తున్న న్యాయవాదులు

నగరి: పిటిషన్ల దాఖలుకు అతికించే స్టాంపు ధరలను తగ్గించాలని కోరుతూ నగరి బార్ అసోసియేస్ న్యాయవాదులు శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. పెంచిన స్టాంపులను శుక్రవారం నుంచే అమల్లోకి తీసుకొచ్చారని అయితే ఆ స్టాంపులు అందుబాటులో లేవన్నారు. పెంచిన స్టాంపు ధరలను తగ్గించి ఆ స్టాంపులు అందుబాటులోకి తేవాలని కోరారు. దీనికోసం ఈ నెల 16వ తేదీ వరకు విధులను బహిష్కరిస్తున్నామన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో న్యాయవాదులు మహదేవన్, జగదీశన్, మురళీధర్, త్యాగరాజు, వేలాయుధం, చిరంజీవులు, మురళీకృష్ణ, బాబు పాల్గొన్నారు.

సస్యరక్షణ పద్ధతులతో రైజోమ్ వావిల్ నివారణ


అరటి తోటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

గుడిపాల: అరటిలో సమగ్ర సస్యరక్షణ పద్ధతుల ద్వారా రైజోమ్ వావిల్ పురుగును నివారించవచ్చని ఏరువాక కేంద్రం చిత్తూరు కో–ఆర్డినేటర్ డాక్టర్ రెడ్డిరాము, విస్తరణ శాస్త్రవేత్త డాక్టర్ రాఘవేంద్ర, చిత్తూరు డీఆర్‌సీ వ్యవసాయాధికారి పద్మజ తెలిపారు. మండలంలోని పాపసముద్రంలో శుక్రవారం అరటి, బొప్పాయి, కందిపంటలను వారు పరిశీలించారు. అరటిలో రైజోమ్ వావిల్ పురుగు(తెల్లపురుగు) నివారణకు సూచనలు చేశారు. అరటి మొక్కను నాటే ముందు అరటి సక్కర్‌ను 0.1 శాతం క్లోరిపైరిఫాస్ లేదా క్వినాల్‌ఫాస్ ద్రావణంలో ముంచి నాటాలన్నారు. మొక్క ఎదిగిన దశలో కాండం మీద రంధ్రాలు చేసుకొని లోపలి గుజ్జు అంతా తినడం వల్ల మొక్క కుళ్లిపోయి చనిపోతుందన్నారు. దీని నివారణకు మొక్క మొదళ్లవద్ద కార్బోఫ్యూరాన్ గుళికలు చెట్టుకు పదిగ్రాములు, మరియు వేపపిండి 50 గ్రాములు కలిపి పెట్టాలన్నారు. వ్యవసాయాధికారి మాధవి పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష.. పేదలకు వరం




పాలసముద్రం: వైద్య పరీక్షలకు తరలివచ్చిన ప్రజలు, స్టాళ్లను పరిశీలిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధుల

గంగాధర నెల్లూరు: జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం అని ఎంపీడీఓ శ్రీదేవి అన్నారు. మండలంలోని కొటాగారం సచివాలయంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో రోగులు హాజరయ్యారు. వైద్య బృందం రోగులను పరీక్షించి మందులు పంపిణీ చేసింది. కార్యక్రమంలో సర్పంచ్ లత ఎంపీటీసీ నీలమ్మ, ఈఓపీఆర్డీ రాఘవేంద్ర రాజు, పంచాయతీ కార్యదర్శులు శివయ్య, అంజాద్ బాషా, డాక్టర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పద్మపురంలో..

శ్రీరంగరాజపురం: మండలంలోని పద్మపురం సచివాలయం పరిధిలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో మొత్తం 640మందికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కొందరికి కళ్లద్దాలు అందజేశారు. శిబిరంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాళ్లను ప్రజాప్రతినిధులు, అధికారులు సందర్శించారు. తొలుత శిబిరాన్ని సర్పంచ్ భాస్కర్‌నాయుడు ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కృష్ణయ్య, తహసీల్దార్ లోకనాథపిళ్లై, డాక్టర్ బాలసుబ్రమణ్యం, సందీప్‌రాజు, పార్టీ మండల కన్వీనర్ మణి, సర్పంచులు దిలీప్‌రెడ్డి, మార్కొండయ్య, పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఆముదాలలో..

పాలసముద్రం: మండలంలోని ఆముదాల గ్రామ సచివాలయ పరిధిలో శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో 256 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాళ్లను అధికారులు, ప్రజాప్రతినిధులు పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్ అనురేఖ, ఎంపీటీసీ లిఖిత, జెడ్పీటీసీ సభ్యుడు అన్బలగన్, వైస్ ఎంపీపీ శేఖర్ యాదవ్, ఎంపీడీఓ ప్రేమ్‌రాజ్ కుమార్, తహసీల్దార్ బాబు, వైద్యాధికారి మోహన్‌క్రిష్ణ, సీడీపీఓ వినితశ్రీ, సూపర్‌వైజర్లు సుశీల, మురళి, సీహెచ్‌ఓ జ్ఞానశేఖర్, ఐసీడీఎస్‌సీ సూపర్‌వైజర్ అనురాధ, పార్టీ మండల కన్వీనర్ తులసిరామ్, సచివాలయ సిబ్బంది, పలువురు నాయకులు పాల్గొన్నారు.

డీఎం పురంలో..

కార్వేటినగరం: మండలంలోని డీఎం పురం సచివాలయంలో శుక్రవారం సర్పంచ్ తులసి ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. ఎంపీపీ లత, సీనియర్ నాయకురాలు కృపాలక్ష్మి మాట్లాడారు. గ్రామాల్లో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలకు ప్రజల నుంచి వస్తున్న స్పందన తిరునాళ్లను తలపిస్తోందన్నారు. అనంతరం వైద్యాధికారులు రోగులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్, ఎంపీటీసీ ధనశేఖర్, పెరియస్వామి, కృష్ణయాదవ్, వెంకటరత్నం, దాము,యుగంధర్‌నాయుడు, వైద్యాధికారి డాక్టర్ గోపినాథ్, ఎంపీడీఓ మోహన్‌మురళి, కార్యదర్శి గోపి తదితరులు పాల్గొన్నారు.


గంగాధరనెల్లూరు : రోగులను పరీక్షిస్తున్న వైద్యులు




శ్రీరంగరాజపురం : స్టాళ్లను పరిశీలిస్తున్న ప్రజాప్రతినిధులు, కార్వేటినగరం : రోగులకు మందులు పంపిణీ చేస్తున్న కృపాలక్ష్మి

ప్రజారోగ్యం కోసం సురక్ష శిబిరాలు


హెల్త్ కార్డులు పంపిణీ చేస్తున్న రామ్‌ప్రసాద్‌రెడ్డి

పుత్తూరు రూరల్: రాష్ట్ర ప్రజల ఆరోగ్యం కోసం ముఖ్యమంత్రి ఈ ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టారని వైఎస్సార్‌సీపీ నేత వై.రామ్‌ప్రసాద్‌రెడ్డి తెలిపారు. వడమాలపేట మండలం ఎస్‌వీఆర్ కండ్రిగలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా రామ్‌ప్రసాద్‌రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో తహసీల్దార్ సుబ్రమణ్యం డాక్టర్ చక్రపాణి, వైస్ ఎంపీపీ లోకేష్‌రెడ్డి, పార్టీ కన్వీనర్ ఎ.సుబ్రమణ్యంరెడ్డి, సచివాలయ కన్వీనర్ ఎం.సురేషరాజు, ఏఎంసీ వైస్ చైర్మన్ శేఖర్, వైఎస్సార్‌సీపీ నాయకులు నందయ్య, మునిబాబు, కిరణ్, ఉమాపతి, పరందామరెడ్డి, వెంకట్‌రెడ్డి, సోమశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

11న హుండీ లెక్కింపు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఈనెల 11వ తేదీ హుండీ కానుకలను లెక్కించనున్నట్లు ఈవో సాగర్‌బాబు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రధాన హుండీలతోపాటు పరివార దేవతల వద్ద హుండీల కానుకలను ఆలయంలోని గురుదక్షిణామూర్తి సన్నిధిలో లెక్కించనున్నట్లు పేర్కొన్నారు.